**అంతర్జాతీయ కౌంటర్ టెర్రరిజం సమావేశం లో పాల్గొనటానికి అఫ్ఘానిస్తాన్ ఉప విదేశాంగ మంత్రి భారత్ పర్యటన**

మార్చ్ 16, 2017

అంతర్జాతీయ కౌంటర్ టెర్రరిజం సమావేశం లో పాల్గొనటానికి భారత్ విచ్చేసిన అఫ్ఘానిస్తాన్ ఉప విదేశాంగ మంత్రి Mr హెక్మత్ కర్జయి MOS శ్రీ MJ అక్బర్ ను మర్యాదపూర్వకంగా కలిసారు మరియు విదేశాంగ కార్యదర్శి డా. ఎస్. జయశంకర్ తో మరియు కార్యదర్శి (ER) శ్రీ అమర్ సిన్హా తో సమావేశమయ్యారు.

ఇరు పక్షాలు అఫ్ఘానిస్తాన్ లోని పరిస్థితులపై అభిప్రాయాలు పంచుకొన్నారు మరియు గత సంవత్సరం రాష్ట్రపతి ఘని పర్యటనలలో తీసుకున్న నిర్ణయాల మరియు అభివృద్ధి సహకార ప్రాజెక్టు ల అమలులోని పురోగతిని సమీక్షించారు. అఫ్ఘానిస్తాన్ లోని ప్రస్తుత భద్రత పరిస్థితులపై మరియు దేశములో సమన్వయం మరియు శాంతి సాధించటానికి అఫ్ఘానిస్తాన్ ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను ఆఫ్ఘన్ DFM భారత్ పక్షానికి వివరించారు. తమ దేశ ప్రజలకు గల ప్రజాస్వామ్యపరమైన మరియు భిన్నమైన కోరికలు తీర్చేటువంటి శాంతియుతమైన, స్థిరమైన, సంపన్న మరియు ఐక్య దేశాన్ని నిర్మించేందుకు అఫ్ఘానిస్తాన్ ప్రభుత్వం మరియు అఫ్ఘానిస్తాన్ ప్రజలు చేస్తున్న ప్రయత్నాలకు మద్దతు కొనసాగించటానికి భారత్ పక్షం తమ నిబద్ధతను పునరుద్ఘాటించింది.

న్యూ ఢిల్లీ
మార్చ్ 16, 2017